# వేగుచుక్క

VC NEWS

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 20 మే 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 304

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

వాళ్లు జైల్లో పెడితే.. మేం నీళ్లిస్తున్నాం పోడు భూముల కోసం పోరాటం చేసిన గిరిజనులను జైల్లో పెట్టిన చరిత్ర గత ప్రభుత్వానిదైతే.. ఆ భూముల్లో బోర్లు వేసి సౌర విద్యుత్‌తో సాగునీరు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు.గిరిజనులకు సాగునీరందిస్తున్న ఘనత మా ప్రభుత్వానిదే నాడు వరి వేస్తే ఉరి అన్నారు.. మేం సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్నాం 100 రోజుల్లో అచ్చంపేట నియోజకవర్గంలోని రైతులందరికీ సోలార్ పంపులు 'ఇందిర సౌర గిరి జల వికాసం' ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

అక్రమ సంపాదనతో కొందరు మా ప్రభుత్వంపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. వారికి ప్రజలే బుద్ధి చెబుతారు. మేం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, మరో లక్ష ప్రైవేటు ఉద్యోగాలు వచ్చేలా చర్యలు చేపట్టాం. 12 యూనివర్సిటీలకు వీసీలను నియమించాం. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నాం. 16 నెలల్లో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం.

-సీఎం రేవంత్‌రెడ్డి




నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ

గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు

రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు

ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం

నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సిఎం రేవంత్





## ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలపై శ్రద్ధ ఏదీ?

హైదరాబాద్:చార్మినార్అగ్నిప్రమాద నివారణ చర్యలపై నిర్లక్ష్యం వద్దని, భవిష్యత్తులో ఒక్క ప్రాణం కూడా పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ గుల్జార్‌హౌజ్ చౌరస్తాలో అగ్నిప్రమాదం జరిగిన భవనాన్ని సోమవారం మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, జగదీశ్వర్‌రెడ్డి, మహమూద్‌అలీ, ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితర నేతలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాప సూచకంగా గుల్జార్‌హౌజ్‌లో వ్యాపారులు షాపులు మూసివేసి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడారు. అగ్ని ప్రమాద ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది మృత్యువాతపడిన ఘటన మనసును కలచివేసిందన్నారు. "అంబులెన్సులో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు, అగ్నిమాపక శకటంలో నీళ్లు ఉంటే ప్రాణనష్టం చాలావరకు తగ్గేది. అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ, ఇలాంటి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం పెడితే బాగుంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి వద్దనే హోంశాఖ ఉంది.. ఆయన ఘటనా స్థలానికి చేరుకొని బాధ్యతాయుతంగా రక్షణ చర్యలు పర్యవేక్షిస్తే బాగుండేది.

బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.బాధిత కుటుంబసభ్యులను అత్తాపూర్‌లోని వారి నివాసంలో కేటీఆర్ కలిసి పరామర్శించారు. వారితో మాట్లాడి అగ్నిప్రమాద ఘటన జరిగిన తీరును తెలుసుకున్నారు. సహాయం చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని కుటుంబసభ్యులు కేటీఆర్‌కు ఫిర్యాదు చేశారు. ఫైర్ ఇంజిన్‌లో నీళ్లు, అంబులెన్సులో ఆక్సిజన్ లేవన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం వెళితే అరెస్టులా



హైదరాబాద్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాగర్‌కర్నూలు పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డిని కలిసే ప్రయత్నం చేసిన చెంచు సోదరులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇదేనా ప్రజాస్వామ్యం, ఇదేనా మీ సోకాల్డ్ ప్రజాపాలన అని నిలదీశారు. నల్లమల అడవుల నుంచి వచ్చానని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. అడవి బిడ్డల సంక్షేమం పట్ల మీకు ఉన్న ప్రేమ ఇదేనా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. తమ సంక్షేమం కోసం ఐటీడీఏ పీవోగా ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారిని నియమించాలని వారు కోరడం తప్పా అని నిలదీశారు. గత బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన పోడుపట్టా భూముల్లో సాగు చేసుకోనివ్వడం లేదనే విషయాన్ని మీకు తెలపాలని రావడమే వారు చేసిన తప్పా అని అడిగారు. తమ ఆరాధ్య దైవాల ద్వారా వచ్చే ఆదాయాన్ని తమ బాగు కోసమే ఖర్చు చేయాలని డిమాండ్ చేయడం వారి తప్పా అని ప్రశ్నించారు. అక్రమంగా అరెస్టు చేసిన చెంచు ప్రతినిధులు మల్లికార్జున్, పద్మ గురువయ్యతోపాటు- అమ్రాబాద్ పోలీసు స్టేషన్ లో నిర్బంధించిన చెంచులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## స్లీపర్ సెల్స్‌పై దృష్టి పెట్టండి..
### సీఎస్, డీజీపీకి పవన్‌కల్యాణ్ లేఖ

అమరావతి: రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి ఆయన లేఖ రాశారు. రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్‌పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. దేశ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా అంతర్గత భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




## తెలంగాణలో భారీగా డీఎస్పీల బదిలీ

తెలంగాణలో భారీగా డీఎస్పీలు బదిలీ అయ్యారు. మొత్తం 77 మందిని బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్: తెలంగాణలో భారీగా డీఎస్పీలు బదిలీ అయ్యారు. మొత్తం 77 మందిని బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయన్నారు. బదిలీ అయిన డీఎస్పీలు వీళ్లే..

## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు



**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు విఆరణ కమిషన్ గడువును ప్రభుత్వం మరోమారు పొడిగించింది. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు- గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీ-వల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

### విజయనగరంలో ఉగ్రమూలాల కేసు..రిమాండ్
## రిపోర్టులో సంచలన విషయాలు!



విజయనగరం: విజయనగరంలో ఉగ్రమూలాల కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ఈ కేసులో నిందితులు సిరాజ్, సమీర్ రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు కీలక అంశాలు ప్రస్తావించినట్లు సమాచారం. సమీర్, సిరాజ్ కలిసి అల్‌హింద్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సంస్థను స్థాపించారు. ఆరుగురు వ్యక్తులు ఇన్‌స్టా గ్రూప్ క్రియేట్ చేసుకోగా.. ఇందులో సిరాజ్, సమీర్‌తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర యువకులు ఉన్నారని గుర్తించారు. ఈ ఆరుగురి ముఠా 3 రోజుల పాటు హైదరాబాద్‌లో కలిసే ఉంది. ఐసిస్ హ్యాండ్లర్ సౌదీ నుంచి ఇచ్చే ఆదేశాల అమలుపై వీరు చర్చించారు.




### ఆశ్రయమివ్వడానికి... భారత్ ధర్మసత్రం కాదు
శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీం




### ఉపరితల ఆవర్తన ప్రభావం
తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు



## కాళేశ్వరంలో కొనసాగుతున్న పుష్కరాలు

పుణ్యస్నానాల కోసం

తరలి వస్తున్న భక్తులు

కాళేశ్వరం: కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కరాలు కొనసాగుతున్నాయి. ఐదోరోజు సోమవారం కూడా భక్తులు పుణ్యస్నానాలకు తరలి వచ్చారు. సోమవారం కావడంతో కాళేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగో రోజైన ఆదివారం సెలవు కావడంతో భారీగా భక్తులు తరలివచ్చారు. త్రివేణి సంగమ పుష్కరిణి ఐదురోజులుగా జనంతో సందడిగా మారింది. తెలంగాణతో పాటు- ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు పరవశించారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామివార్లను దర్శించుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలు సరస్వతి తీరం వెంట సైకత లింగాలు ఏర్పాటు- చేసి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. చీర, సారె సమర్పించి నదిలో దీపాలు వదిలారు. ముత్తయిదువులకు వాయినాలిచ్చి ఆశీర్వచనాలు పొందారు. సాయంత్రం సమయంలో నదీతీరాన సరస్వతి విగ్రహం ముందు నిర్వహించిన మహాహారతి క్రతువును చూసి భక్తులు పరవశించిపోయారు. ఆదివారం పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతి మహాస్వామి పుష్కరస్నానం చేసి ఆలయ దర్శనం చేసుకున్నారు. పుష్కర స్నానాలు చేసిన భక్తులు శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామి సన్నిధానానికి చేరుకున్నారు.

# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి



అమ్రాబాద్: నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ.60వేల కోట్లు- ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. గతంలో వరి వేస్తే ఉరే అని ఆనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు.. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం.. రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ.60 వేల కోట్లు- ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం అన్నారు. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి

స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటుందని రేవంత్ అన్నారు. అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రయమివ్వడానికి...భారత్ ధర్మసత్రం కాదు

న్యూఢిల్లీ: ప్రపంచంలోని అందరికీ ఉచితంగా ఆశ్రయం ఇవ్వడానికి భారతదేశం ధర్మశాల కాదని సుప్రీంకోర్టు సోమవారం నాడు కీలక వ్యాఖ్యలు చేసింది. శరణార్థిగా తనకు ఇండియాలో ఆశ్రయం ఇవ్వాలని శ్రీలంక జాతీయుడు ఒకరు చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలంతో సంబంధాలున్నాయనే అనుమానంతో 2015లో పిటిషనర్‌ను అరెస్టు చేశారు. తనను శరణార్థిగా పరిగణించాలని కోరుతూ అతను వేసిన తాజా పిటిషన్‌పై న్యాయ మూర్తులు దీపాంకర్ దత్తా, జస్టిస్ కె.వినోద్ చంద్రతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. శ్రీలంక జాతీయుడికి 2018లో విచారణ కోర్టు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద పదేళ్ల జైలు శిక్ష విధించింది. 2022లో మద్రాసు హైకోర్టు అతని జైలుశిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్ష పూర్తికాగానే దేశం విడిచి వెళ్లాలని, దేశం విడిచివెళ్లడానికి ముందు శరణార్థి శిబిరంలో ఉండాలని ఆదేశించింది. కాగా, సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా పిటిషనర్ తన వాదన వినిపించారు. వీసాతో తాను ఇండియా వచ్చానని, తన ప్రాణాలకు స్వదేశంలో ముప్పు ఉందని కోర్టుకు విన్నవించారు. తన భార్య, పిల్లలు ఇండియాలో స్థిరపడ్డారని, ఇప్పటికి తాను మూడేళ్లుగా నిర్బంధంలో ఉన్నానని, డిపోర్టేషన్ ప్రక్రియ మొదలు కాలేదని చెప్పారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ఉచిత సత్రం కాదని సుప్రీం కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని శ్రీలంక వాసి పేర్కొన్నాడు. అంతేగాక, తన భార్యాపిల్లలు ఈ దేశంలోనే సెటిల్ అయ్యారని తెలిపాడు. తనకు ఇక్కడే ఆశ్రయం కల్పించాలని కోరాడు. దీనికి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ ధర్మాసనం స్పందిస్తూ పిటిషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు భారతదేశం ఆశ్రయం ఇవ్వాలా? ఇప్పటికే మా దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంది. అన్ని దేశాల నుంచి వచ్చే వారిని ఆదరించేందుకు భారత్ ధర్మశాల కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. శ్రీలంకలో అతడి ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. అలాగైతే మరో దేశానికి వెళ్లండని సుప్రీం కోర్టు సూచించింది.

# ఉపరితల ఆవర్తన ప్రభావం

**హైదరాబాద్:** మరో నాలుగు రోజులపాటు తెలంగాణలో వర్షాలు కురియనున్నాయి.

బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతం లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది.

# పెరుగుతున్న దేశ ద్రోహుల జాబితా



న్యూఢిలీ: పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్న పలువురు భారతీయుల్ని అధికారులు గుర్తించి ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారు. ఇప్పటికే హర్యానా, పంజాబ్, యూపీలో దాదాపు ఎనిమిది మంది గుఢచారులను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అరెస్టయిన వారిలో విద్యార్థి, యూట్యూబర్, వ్యాపారవేత్త, గార్డ్ తదితరులు ఉన్నారు. తాజాగా మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు. హర్యానా లోని నుహ్‌లో ఓ అనుమానితుడిని అధికారులు సోమవారం అరెస్ట్ చేశారు. నిందితుడు మేవాట్ జిల్లా టౌరు తహసీల్‌లోని కంగర్కా గ్రామానికి చెందిన మహ్మద్ తారీఫ్‌గా గుర్తించారు. అతడు పాక్ ఏజెంట్లకు భారత సమాచారాన్ని చేరవేస్తున్నట్లు గుర్తించారు. కాగా, నుహ్‌లో ఇప్పటికే ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రజక గ్రామానికి చెందని అర్మాన్‌ను గూఢచర్యం ఆరోపణలపై రెండు రోజుల క్రితం అరెస్ట్ చేశారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్నారన్న ఆరోపణలపై ఇప్పటికే దేశవ్యాప్తంగా మొత్తం ఎనిమిది మంది అనుమానితుల్ని అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వారిలో గజాలా (పంజాబ్), యాసీన్ మొహమ్మద్, నోమాన్ ఇలాహి (యుపీ), 26 ఏళ్ల అర్మాన్ (నుహ్), 25 ఏళ్ల దేవేంద్ర సింగ్ ధిల్లాన్ (కైతాల్), మహమ్మద్ ముర్తజా అలీ (జలంధర్), జ్యోతి మల్హోత్రా (హర్యానా యూట్యూబర్), షహజాద్ (యుపీ మొరాదాబాద్) ఉన్నారు. తాజా అరెస్ట్‌తో తొమ్మిది మంది గూఢచారులను అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు అయ్యింది. వీరంతా పాక్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ కోసం పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు.తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు-..తమ స్వార్థం కోసం తల్లిలాంటి దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్లు వీరంతా అని చెప్పుకోవాలి. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో మొదలుపెడితే.. ఇప్పటి వరకు పాక్ కోసం పని చేస్తున్నట్లు- భావిస్తున్న 11 మంది గూఢాచారులు బయటపడ్డారు. భారత్, పాక్ యుద్ధం తర్వాత పోలీసులు, నిఘా వర్గాలు, ఇతర అధికారుల చేతికి వీరు చిక్కారు. వీరంతా హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు కావటం గమనార్హం. ఆ 11 మంది గురించిన వివరాల్లోకి వెళితే.. జ్యోతి మల్హోత్రాది హర్యానాలోని హిసర్. 33 ఏళ్ళ జ్యోతికి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ట్రావెలింగ్ వీడియోలు చేస్తూ ఉంటుంది. యూట్యూబ్‌లో ట్రావెల్ విత్ జో పేరిట ఛానల్ ఉంది. ఢిల్లీలోని పాకిస్తాన్ హై కమిషన్‌కు చెందిన డానిష్ అనే ఉద్యోగితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో పాకిస్తాన్ కోసం గూఢాచారిగా పని చేయటం మొదలెట్టింది. పంజాబ్‌లోని మస్తఫర్‌కు చెందిన దేవేంద్ర సింగ్ దిల్లాన్ పాటియాల లోని ఖల్సా కాలేజీలో ఎమ్ఏ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. కొన్నేళ్ల క్రితం ఇతడికి పాకిస్తాన్ ఇంటెలిజెన్స్, ఐఎస్ఐలతో పరిచయం అయింది. అప్పటినుంచి భారత్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నాడు. మే 12వ తేదీన తన ఫేస్‌బుక్ ఖాతాలో పిస్టోళ్లు, గన్నుల ఫొటోలు పెట్టి అరెస్ట్ అయ్యాడు. పోలీసుల విచారణలో పాకిస్తాన్ కోసం పని చేసినట్లు- ఒప్పుకున్నాడు. తారిఖ్‌ది హర్యానాలోని కంగర్కా గ్రామం. పాకిస్తాన్ కోసం గూఢచర్యం చేస్తున్నాడన్న కారణంతో హర్యానా పోలీసులు, కేంద్ర నిఘా వర్గాలు సంయుక్తంగా కలిసి అతడ్ని అదుపులోకి తీసుకున్నాయి. 23 ఏళ్ల అర్మన్ భారత్, పాకిస్తాన్ యుద్ధం సమయంలో భారత దేశానికి సంబంధించిన విషయాలను పాకిస్తాన్‌కు చేరవేశాడు. హర్యానాలోని నోహ్‌లో ఇతడ్ని అరెస్ట్ చేశారు. 24 ఏళ్ల నౌమన్ ఇల్లహిది ఉత్తర ప్రదేశ్‌లోని కైరానా. నౌమన్ హర్యానాలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఇతడు పాకిస్తాన్ ఐఎస్ఐతో సంబంధం పెట్టు-కున్నాడు. పాకిస్తాన్‌కు సమాచారం అందించిన ప్రతీసారి డబ్బులు వచ్చేవి. అవి అతడి బావ మరిది అకౌంట్‌లో పడేవి. ఉత్తర ప్రదేశ్‌లోని మొరాదాబాద్‌కు చెందిన షహజాద్ పాకిస్తాన్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో వస్తువుల్ని అక్రమ రావాణా చేస్తుంటాడు. పాకిస్తాన్ ఐఎస్ఐ ఏజెన్సీతో సంబంధం పెట్టుకున్నాడు. నిన్న కూడా దేశానికి సంబంధించిన సమాచారాన్ని పాకిస్తాన్‌కు చేరవేశాడు. దీంతో ఉత్తర ప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అతడ్ని అరెస్ట్ చేసింది. మహ్మద్ ముర్తాజా అలీ పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐతో కలిసి పని చేస్తున్నాడు. పాకిస్తాన్ కోసం పని చేయటం కోసం ఏకంగా ఓ మొబైల్ యాప్‌ను తయారు చేశాడు. గుజరాత్ పోలీసులు ఇతడ్ని అరెస్ట్ చేశారు.

# విజయనగరంలో ఉగ్రమూలాల కేసు విచారణ

**నిందితులు ఇద్దరినీ కస్టడీకి కోరుతున్న పోలీసులు**

అమరావతి: విజయనగరంలో ఉగ్రమూలాల కేసు విచారణలో పోలీసులు జోరు పెంచారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న సిరాజ్, సమీర్ కస్టడీ కోసం కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఇద్దరినీ కస్టడీకి ఇస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. నిందితులకు నిధులు ఎవరు సమకూర్చారన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ప్రధాన సూత్రధారుల గుర్తింపు కోసం దర్యాప్తు ప్రారంభించారు.ఇద్దరికీ సౌదీ అరేబియా నుంచి ఐసిస్ మాడ్యుల్ ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. గతంలో రంపచోడవరం అటవీ ప్రాంతంలో వీరు బాంబు పనితీరుపై రిహార్సల్స్ చేసినట్లు- గుర్తించారు. గత 6 నెలల్లో సిరాజ్ 3 సార్లు సౌదీ వెళ్లినట్లు పోలీసులకు వివరాలు అందాయి. అందిన సమాచారాలపై నిర్ధరణకు సిరాజ్, సమీర్‌ను పోలీసులు కస్టడీకి కోరనున్నారు. మరోవైపు విజయనగరంలో ఉగ్రమూలాల కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ఈ కేసులో నిందితులు సిరాజ్, సమీర్ రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు కీలక అంశాలు ప్రస్తావించినట్లు- సమాచారం. సమీర్, సిరాజ్ కలిసి అల్‌హింద్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సంస్థను స్థాపించారు. ఆరుగురు వ్యక్తులు ఇన్‌స్టా గ్రూప్ క్రియేట్ చేసుకోగా.. ఇందులో సిరాజ్, సమీర్‌తో పాటు- కర్ణాటక, మహారాష్ట్ర యువకులు ఉన్నారని గుర్తించారు. ఈ ఆరుగురి ముఠా 3 రోజుల పాటు- హైదరాబాద్‌లో కలిసే ఉంది. ఐసిస్ హ్యాండ్లర్ సౌదీ నుంచి ఇచ్చే ఆదేశాల అమలుపై వీరు చర్చించారు. సమీర్, సిరాజ్ పేలుడు పదార్థాలను ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టారు. యూట్యూబ్‌లో పేలుడు పదార్థాల తయారీ విధానం చూశారు. బాంబులు తయారు చేయాలని ఇద్దరికి సౌదీ నుంచి ఆదేశాలు రాగా..

మిగతా నలుగురికి బాంబులు పెట్టే టార్గెట్లు- గుర్తించాలని ఆదేశాలు వచ్చాయి. మరోవైపు అరెస్టు సమయంలో సిరాజ్ వద్ద భారీగా పేలుడు పదార్థాలు లభించాయి. ఈ కేసు విషయంలో ఎన్ఐఏ అధికారులు విజయనగరం టూటౌన్ స్టేషన్‌కు వెళ్లారు. కేసుకు సంబంధించిన విషయాలపై అక్కడి పోలీసులతో ఎన్ఐఏ అధికారులు మాట్లాడారు. మరోవైపు సమీర్ కాంటాక్టులపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# ఆపరేషన్ సిందూర్‌పై ముదే సమాచారం

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ గురించి ముందుగానే సమాచారం ఇవ్వడం వల్ల పాక్ అప్రమత్తం అయ్యిందని కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలను భారత విదేశాంగ శాఖ కొట్టిపడేసింది. ఇది దుష్ప్రచారమని పేర్కొంది. ఇలాంటి వాటితో భారత్ పరువును ప్రతిష్టకు భంగం వాటిల్లగలదని తెలిపింది.

ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన తొలి దశలో పాక్ సహా ఇతర దేశాలకు సమాచారం ఇచ్చామని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపినట్లు పేర్కొంది. కానీ దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెళ్లినట్లు- కాంగ్రెస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తుందని తెలిపింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం జైశంకర్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని చెప్పింది. భాజపా రాహుల్ వ్యాఖ్యలను తప్పుబట్టింది. రాహుల్ తమ ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే ఇటు-వంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించింది. ఆపరేషన్ సిందూర్‌పై బ్రీఫింగ్ ఇస్తూ.. మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ చేసిన ప్రకటనను ఆ పార్టీ ఉటంకించింది. ఆపరేషన్ ప్రారంభించిన వెంటనే తాము ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నట్లు- పాక్‌కు చెప్పడానికి ప్రయత్నించగా.. భవిష్యత్తులో ఆ దాడులకు తాము తీవ్ర సమాధానం ఇస్తామని దాయాది దేశం చెప్పినట్లు- లెఫ్టినెంట్ జనరల్ పేర్కొన్నట్లు- భాజపా తెలిపింది. జైశంకర్ విదేశాల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఆయనపై ఇటు-వంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడింది. పీఐబీ సైతం కాంగ్రెస్ ఆరోపణలను తోసిపుచ్చింది. కేంద్రమంత్రి ఈ ప్రకటన చేయలేదని తన ఫ్యాక్ట్‌చెక్‌లో పేర్కొంది.

రాహుల్ గాంధీ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ ప్రారంభానికి ముందే ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లపై దాడి చేస్తున్నామని..

పాక్ సైన్యం వాటికి దూరంగా ఉండాలని భారత్ చెప్పినట్లు- జైశంకర్ పేర్కొన్నారని అన్నారు.

# యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే నిజాలు

న్యూఢిల్లీ: గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. పహల్గాం ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెలల ముందు ఆమె ఆ ప్రాంతాన్ని సందర్శించినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాదు అక్కడ వీడియోలు తీసినట్లు కూడా అధికారులు గుర్తించారు. ఆ వీడియోలను పాక్ ఏజెంట్ల తో పంచుకున్నట్లు భావిస్తున్నారు. దీనిపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాకిస్థాన్‌కు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో హర్యానాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రాను అధికారులు శనివారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతి మల్హోత్రాకు సన్నిహిత సంబంధాలున్నట్లు- తెలిసింది. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి దాదాపు మూడు నెలల ముందు ఆమె తరచూ జమ్ము కశ్మీర్‌లో పర్యటించినట్లు- కూడా అధికారులు గుర్తించారు. ఒకసారి చైనాకు కూడా వెళ్లొచ్చినట్లు- తేలింది. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో ఆమె డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు- అధికారులు నిర్ధరించారు. జ్యోతిని అతడు ట్రాప్ చేసినట్లు- గుర్తించారు.ట్రావెల్ వ్లాగర్ జ్యోతి.. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానెల్ నడుపుతోంది. కమిషన్ ఏజెంట్ల ద్వారా వీసా పొందిన జ్యోతి 2023లో పాక్‌ను సందర్శించింది. ఆమె ఎవరికీ అనుమానం రాకుండా పాక్ అధికారులకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- తేలింది. ఈ కేసులో జ్యోతి మల్హోత్రా ట్రావెల్ వ్లాగర్‌తో కలిసి పని చేస్తున్నట్లు- గుర్తించారు. మరో ఐదుగురితో కలిసి ముఠాగా ఏర్పడి హర్యానా, పంజాబ్ నుంచి ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నట్లు- అధికారులు పేర్కొన్నారు. మన దేశంలోని కీలక ప్రాంతాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్‌తో పంచుకున్నట్లు తేలింది. అంతేకాదు ఓ పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌తో సన్నిహితంగా మెలుగుతున్నట్లు- కూడా తేలింది. అతడితో ఆమె అంతర్జాతీయ ట్రిప్‌కు కూడా వెళ్లింది.





# కల్తీ మద్యం కేసులో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

**అమరావతి:** జంగారెడ్డి గూడెం కల్తీ మద్యం కేసులో ఏపీ ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో 2022 మార్చిలో కల్తీ మద్యం కారణంగా చోటు- చేసుకున్న మరణాలపై లోతుగా దర్యాప్తు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ప్రభుత్వం ముగ్గురు అధికారులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు- చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందానికి ఏలూరు ఎస్పీ కిశోర్ నేతృత్వం వహించగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ వేణు ప్రభుకుమార్, కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం హెచ్‌వోడీ ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు సభ్యులుగా ఉంటారు. కల్తీ మద్యం కారణంగా చోటు- చేసుకున్న మరణాలకు సంబంధించి జంగారెడ్డి గూడెం పోలీస్‌స్టేషన్‌లో నాలుగు వేర్వేరు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల పరిస్థితిపైనా అధ్యయనం చేయాలని టాస్క్‌ఫోర్స్‌కు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరణాలపై లోతుగా అధ్యయనం చేసి, బాధ్యులెవరో గుర్తించాలని, సాంకేతికపరమైన సిఫార్సులు కూడా చేయాలని ఆదేశించింది. కల్తీ మద్యం కారణంగా దాదాపు 22 మంది అప్పట్లో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

వేగుచుక్క

# ఆన్‌లైన్‌లో బీటెక్ మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ..?



157 ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు ఉండగా, వాటిలో దాదాపు లక్ష సీట్లు ఉన్నాయి. వీటిలో 30 శాతం సీట్లను యాజమాన్య కోటా కింద భర్తీ చేస్తారు. ఈ కోటాలోనే నాన్ రెసిడెంట్ ఇండియన్ (ఎన్ఆర్ఐ) కోటా ద్వారా కూడా ప్రవేశాలు కల్పిస్తారు.

తెలంగాణ: రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు ఫీజుల విషయంలో ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నాయి. ఒక్కో కాలేజీలో ఒక్కో రకమైన ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లు పెడుతున్నారు. ప్రతీ కాలేజీలో 70 శాతం సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తే.. మిగిలిన 30 శాతం సీట్లు మేనేజ్ మెంట్ కోటా ద్వారా భర్తీ చేస్తారు. ఇదే ప్రతీ కాలేజీకి వరంగా మారుతుంది. బీటెక్ లో సీఎస్ఈ గ్రూపునకు సంబంధించి ఒక్కో సీటుకు రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల మధ్య ఫీజులను వసూలు చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఫీజుల విషయంలో అనియంత్రితంగా వ్యవహరిస్తున్నాయి. కళాశాలల యాజమాన్యాలు ఒక్కో రకమైన ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్నాయి. ప్రతి కళాశాలలో 70 శాతం సీట్లను కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేస్తుండగా. మిగిలిన 30 శాతం సీట్లను యాజమాన్య కోటా ద్వారా భర్తీ చేస్తున్నారు. ఇదే కళాశాలలకు వరంగా మారుతోంది. విద్యార్థుల ఎంసెట్ ర్యాంక్, మార్కులతో సంబంధం లేకుండా.. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని యాజమాన్యాలు దోపిడీకి పాల్పడుతున్నాయి. బీటెక్ లో సీఎస్ఈ గ్రూపునకు సంబంధించి ఒక్కో సీటుకు రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అంత చెల్లించలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.

గత కొన్ని రోజులుగా ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో యాజమా న్య కోటా సీట్లను ఆన్‌లైన్‌లో భర్తీ చేయాలనే డిమాండ్ పెరుగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ఎక్కువ డబ్బు చెల్లిస్తే వారికే యాజమాన్య సీట్లను కళాశాలలు అమ్ముకుంటున్నాయి. ఈ అక్రమాల కు అడ్డుకట్ట వేసేందుకు ఉన్నత విద్యా అధికారులు సిద్ధంగా ఉన్నప్పటి కీ.. ప్రభుత్వ అనుమతి లేకపోవడంతో వెనక్కి తగ్గారు. త్వరలోనే బీటెక్ ప్రవేశాల ప్రక్రి య ప్రారం భం కానుండటంతో దీనిపై ప్రభుత్వం వెంటనే స్పష్ట త ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 157 ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు ఉండగా, వాటిలో దాదాపు లక్ష సీట్లు ఉన్నాయి. వీటిలో 30 శాతం సీట్లను యాజమాన్య కోటా కింద భర్తీ చేస్తారు. ఈ కోటాలోనే నాన్ రెసిడెంట్ ఇండియన్ (ఎన్ఆర్ఐ) కోటా ద్వారా కూడా ప్రవేశాలు కల్పిస్తారు. అయితే.. ఎంసెట్ ద్వారా భర్తీ చేసే సీట్లన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు వచ్చిన ర్యాంకుల ఆధారంగా రిజర్వేషన్లకు అనుగుణంగా భర్తీ చేస్తున్నారు. కానీ, యాజమాన్య కోటా (బి కేటగిరి) సీట్లను మాత్రం యాజమాన్యాలే భర్తీ చేసుకునేలా ప్రభుత్వం అనుమతులు ఇస్తోంది. బి కేటగిరి సీట్లను ఎంసెట్ ర్యాంకు, జెఈఈ ర్యాంకు, ఇంటర్ మార్కుల ఆధారంగా భర్తీ చేయాలనే నిబంధనలు ఉన్నప్పటికీ దాదాపు ఏ కళాశాల కూడా ఈ విధానాన్ని అమలు చేయడం లేదు.

ప్రతీ గ్రూపుకు ఒక్కో రకమైన ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని గత కొన్ని సంవత్సరాలుగా తల్లిదండ్రులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే.. గత ప్రభుత్వం దీనిని పట్టించుకోలేదు. రాష్ట్రంలో కొత్తగా వచ్చిన ప్రభుత్వంపై తల్లిదండ్రులు, విద్యార్థులు ఆశలు పెట్టుకున్నారు. ఇంజినీరింగ్ కళాశాలల్లో యాజమాన్య కోటా.. ఎన్ఆర్ఐ కోటా సీట్ల భర్తీని ప్రభుత్వమే చేపట్టాలని తల్లిదండ్రులు.. విద్యార్థి సంఘాల నుంచి భారీగా డిమాండ్లు , వినతులు వస్తున్నాయి. ఈ డిమాండ్లకు అనుగుణంగా గత ఏడాది ఉన్నత విద్యా మండలి అధికారులు బి కేటగిరి సీట్లను కౌన్సిలింగ్ ద్వారానే భర్తీ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి లేఖ రాశారు. ఎంబిబిఎస్ తరహాలో బీటెక్ సీట్లను కూడా ఆన్‌లైన్‌లో భర్తీ చేస్తామని స్పష్టంగా పేర్కొన్నారు.

అయితే.. అప్పటి ప్రభుత్వం దానిని పట్టించుకోలేదు. ఈ ఏడాది బీటెక్ లో కొత్త ఫీజులు అమలులోకి రాబోతున్నాయి. ఇప్పటికే ఎంసెట్(ఏప్‌సెట్) ఫలితాలు విడుదలైనా, ఇంకా ప్రవేశాల నోటిఫికేషన్ రాలేదు. ఈ సమయంలోనే బి కేటగిరి సీట్ల భర్తీ విధానంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు. ఆన్‌లైన్‌లో యాజమాన్య సీట్లను భర్తీ చేస్తే కళాశాలల అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని వారు భావిస్తున్నారు.



## హైదరాబాద్ సిటీ అంతటా..
# ఫారెన్ రేంజ్‌లో..

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో చిన్న వర్షం వచ్చినా.. ఈదురుగాలులు వచ్చినా కరెంట్ పోతుంది. లేకపోతే పెద్ద ప్రమాదం వస్తుందన్న కారణంగా అధికారులు ఈ విద్యుత్ సరఫరాను ఆపేస్తారు. ఇలా పదే పదే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకొచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా రూపుదిద్దే ప్రయత్నాల్లో భాగంగా.. విద్యుత్ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించేందుకు చర్యలు చేపట్టింది.

భూగర్భ కేబుల్స్ ద్వారా విద్యుత్ అంతరాయాలను నివారించడంతో పాటు.. విద్యుత్ నష్టాలు, దొంగతనాలను అరికట్టడం.. ప్రకృతి వైపరీత్యాల నుంచి విద్యుత్ వ్యవస్థను రక్షించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. చార్మినార్ వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో అధికంగా విద్యుత్ లోడ్ కారణంగానే షార్ట్ సర్క్యూట్ జరిగి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ విధానంతో వీటన్నింటిక చెక్ పెట్టొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. మొదట హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో పూర్తిస్థాయి భూగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

ఈ ప్రాజెక్ట్ మేడ్చల్ జిల్లా నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యవస్థ ఏర్పాటుకు కిలోమీటరుకు రూ.2 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో 1,280 కిలోమీటర్ల మేర 33 కెవి భూగర్భ కేబుల్స్ ఉండగా.. దీనిని మరింత విస్తరించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. భూగర్భ విద్యుత్ వ్యవస్థను విజయవంతంగా అమలు చేసిన విదేశీ నగరాల విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ ప్రాజెక్ట్ నిర్వహణను విద్యుత్ రంగంలో అనుభవం ఉన్న సంస్థలకు అప్పగించాలని యోచిస్తున్నారు. ఈ వ్యవస్థ ద్వారా హైదరాబాద్‌ను విద్యుత్ సమస్యలు లేని.. అత్యాధునిక నగరంగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

ప్రతీ ఏడాది నగరంలో విద్యుత్ డిమాండ్ అధికంగా పెరుగుతోంది. రానున్న రోజుల్లో ఇది మరింత ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే డేటా సెంటర్లు, పారిశ్రామిక ప్రాంతాలు, ప్రాంతీయ రింగ్ రోడ్డు పరిధిలోని రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు అవసరమైన విద్యుత్ సరఫరాను సమర్థవంతంగా అందించడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. భవిష్యత్తులో నిర్మించబోయే నగరంలో(ఫ్యూచర్ సిటీలో) విద్యుత్ టవర్లు, స్తంభాలు లేకుండా భూగర్భంలోనే విద్యుత్ సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే.. నగరంలోని సచివాలయం, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్క్ వంటి కీలక ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా.. ఓఆర్ఆర్ వెంబడి సౌర విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన ప్రణాళికలను కూడా సిద్ధం చేస్తున్నారు.

# గొడవ మధ్యలో దూరిందని..

హైదరాబాద్: చాలామంది చిన్న చిన్న విషయాలకే సహనం కోల్పోయి, ఏం చేస్తున్నామనే ఆలోచన లేకుండా ప్రవర్తిస్తున్నారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు జీవితాంతం బాధపెట్టేలా ఉంటున్నాయి. చిన్న విషయాలకే విచక్షణ కోల్పోయి వైలెంట్‌గా తయారవుతున్నారు. తాజాగా.. హైదరాబాద్ మధురా నగర్‌లో చిట్టీ డబ్బుల విషయంలో తలెత్తిన గొడవ చిలికి చిలికి గాలి వానగా తయారైంది. గొడవ మధ్యలో దూరిందని ఓ వ్యక్తి మహిళ చూపుడు వేలు కొరికేశాడు.

ఘటన వివరాల్లోకి వెళితే.. మధురానగర్ జవహర్‌నగర్‌కు చెందిన మమత అనే మహిళ గత మూడేళ్లుగా మధురానగర్‌లోని ఒక అపార్ట్‌మెంట్ పెంట్‌హౌస్‌లో అద్దెకు ఉంటోంది. ఆ ఇంటి యజమానురాలు సుజిత చిట్టీలు వేస్తుండగా.. మమత కూడా ఆమె వద్ద చిట్టీలు వేసింది. ఈ చిట్టీల లావాదేవీల్లో సుజిత మమతకు రూ 30 వేలు చెల్లించాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం మమత ఆ ఇల్లు ఖాళీ చేసి తన స్నేహితురాలు సుప్రిను ఆ ఇంట్లోనే అద్దెకు దించింది. అయితే, సుప్రియ హఠాత్తుగా ఇంటిని ఖాళీ చేయడంతో ఇంటి అద్దె విషయంలో సుజితకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో.. తమకు రావాల్సిన చిట్టీ డబ్బుల గురించి మమత, ఆమె భర్త హేమంత్ సుజితను కలిసి అడిగారు. అప్పుడు సుజిత.. సుప్రియ అద్దె చెల్లించకుండా వెళ్లిపోయిందని ఆ అద్దె డబ్బును వారే చెల్లించాలని పట్టుబట్టింది. దీంతో వారి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

# రూపాయి ఖర్చులేని ఆలోచన..

## గత ప్రభుత్వం చేయలేకపోయింది

తెలంగాణ: మున్నేరు వాగు వరద నీటిని పాలేరు రిజర్వాయర్‌కు మళ్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసింది. దీని ద్వారా 10 నీటిని మళ్లించి, 2.54 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించవచ్చు. పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాలకు లబ్ధి చేకూరుతుంది. దీని వల్ల సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ ప్రాంతానికి సాగునీరు అందుతుంది. త్వరలోనే ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



వృథాగా సముద్రంలోకి వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్‌కు మళ్లించడానికి మున్నేరు -పాలేరు లింక్ కెనాల్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసింది. ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 98 ని విడుదల చేయడం జరిగింది. రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన ఈ రాష్ట్రాన్ని పదేళ్లు ఏలిన గత ప్రభుత్వానికి రాలేదని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వృథాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 వరద నీటిని పాలేరు రిజర్వాయర్‌కు మళ్లించవచ్చు. దీనివల్ల ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని మంత్రి అన్నారు. కెనాల్ కోసం నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ మేరకు మంత్రి పొంగులేటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీని ద్వారా సూర్యాపేట, మహబూబా బాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో వస్తున్న వరద నీరు వృథా కాకుండా ఒడిసి పట్టాలనే సంకల్పంతో మున్నేరు నుంచి పాలేరుకు లింక్ కెనాల్ ను మంజూరు చేయించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. నిర్దేశించిన గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసి పాలేరు నియోజకవర్గ రైతాంగానికి అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

నేడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పాలేరు, మధిర, ఖమ్మం, కోదాడ నియోజకవర్గాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో ఆయన పలు శుభకార్యాలకు హాజరయ్యారు. స్థానిక నాయకులు, ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అలాగే.. ఆయన బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి తన సానుభూతిని తెలియజేశారు. కాచిరాజుగూడెంలో పలువురు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా.. మంత్రి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో భాగంగా, ఆయన ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్షలు జరిపారు. అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించ డానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. పేదలు, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

# పాక్, ఉగ్రవాదులకు "ఆపరేషన్ సిందూర్"తో తగిన జవాబు చెప్పాం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 19:**

పహల్గాంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపి మోడీతో చెప్పుకోండి అన్న మాటలకు, భారత్ "ఆపరేషన్ సిందూర్" తో పాక్ కు తగిన జవాబు చెప్పిందని, దేశం వైపు మరోసారి పాక్ చూస్తే బూడిద చేస్తాం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ హెచ్చరించారు. దేశంలో ఎన్ని విబేధాలు ఉన్న భారతీయులం అందరం సైనికుల వెంటే ఉంటామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా, సైనికులకు అండగా సోమవారం జిల్లా కేంద్రంలో సిటిజెన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు.

నగరంలోని ఆర్ ఆర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు చేపట్టిన ర్యాలీలో పెద్ద ఎత్తున యువత పాల్గొని సంఘీభావం తెలిపారు. ర్యాలీలో భారత మాత వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ మాట్లాడుతూ, కాశ్మీర్ లోనీ పహాల్గం ఘటన యావత్ ప్రపంచ దేశాలను కల్చి వేసిందనీ, ప్రతి భారతీయునిలో రక్తం మరిగిందనీ అన్నారు.

ఉగ్ర మూఖలు, భారతీయులను చంపుతూ, వారి భార్యల ముందు బర్తలను చంపి వెళ్లి మోడీకి చెప్పు అన్న మాటలను, అక్కడ రోదిస్తున్న ఆడబిడ్డల ఆవేదనను ప్రధాని మోదీ విన్నారు, చూసారనీ అన్నారు. ఇంకా ఏ ఆడబిడ్డ ఉగ్రవాదుల కారణంగా కన్నీరు కార్చొద్దు ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలివేయాలని ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం జరిగిందన్నారు. ఝాన్సీ లక్ష్మి భాయ్, రాణి రుద్రమ్మ పౌరుషన్ని పురుడుపోసుకున్న ధీర వనితలు మన సివంగిలు కాల్నాల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ 9 ఉగ్ర స్తావరాలు ధ్వంసం చేసి, 100 మంది ఉగ్రవాదులను మట్టు పెట్టారనీ గుర్తు చేశారు.

ఆకాశ్ తీర్, బ్రహ్మోస్, సుదర్శన్ %ూ%- 400 ప్రపంచ దేశాలు అశ్చర్య పోయేలా, పాకిస్తాన్ ప్రధాని పారిపోయేల చేసి కాళ్ళ బేరానికి తెచ్చిన ఘనవిజయం సాధించారని అన్నారు.

పాకిస్తాన్ కుక్కలు ఏదో అనుకున్నాయి మన దేశంలో మత విద్వేషాలు రెచ్చకొట్టి అంతర్గత కలహాలు జరుగుతాయి అని%ా%పాకిస్తాన్ కి జీ హుజుర్ అనే ప్రభుత్వం ఉందనే భ్రమలో ఉందేమో ..కానీ అక్కడ ఉన్నది బిజెపి ప్రభుత్వం, మోడీ సర్కార్ మరిచిపోకు బిడ్డ అని హెచ్చరిస్తున్నాం అన్నారు.

దేశం పైకి యుద్దానికి వస్తే ఇక్కడ ఉన్న భారతీయులు అందరం కుల, మత, జాతి, లింగ బేధం లేకుండా ఒక్కో భారతీయుడు సోఫియా ఖురేషి సోదరిలాగా చీల్చి చెండాడుతారు అని అన్నారు. చివరగా మనం ఇంటి దొంగలను గుర్తించాలి ఈ దేశం తిండి తింటూ, ఈ దేశంలో ఉంటూ పాకిస్తాన్ లాంటి ఉగ్రదేశానికి జై కొట్టె వారిని గుర్తించి తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, నాయకులు కృపాకర్ రెడ్డి, రాజ్ కుమార్ సుబేదార్, మాజీ కార్పొరేటర్లు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.












భారతీయులందరం ఒక్కటే.. సైనికుల వెంటే.
దేశం వైపు పాక్ చూస్తే బూడిద చేస్తాం.
అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ హెచ్చరిక.
జిల్లా కేంద్రంలో ఘనంగా తిరంగ ర్యాలీ.
పెద్ద ఎత్తున పాల్గొన్న యువత.

వేగుచుక్క

# ప్రభాస్ నా మంచి కోరుతున్నాడు





మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' మూవీలో ప్రభాస్ రుద్ర పాత్రలో కనిపించనున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా విష్ణు తాజాగా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ తో తనకున్న అనుభంధాన్ని గుర్తు చేసుకున్నారు. తామిద్దరం మంచి స్నేహితులమని అన్నారు. స్టార్‌డమ్ గురించి పట్టించుకోకుండా తన లోకంలో తానుంటాడని కొనియాడారు. రక్త సంబంధీకులే తన ఎదుగుదలను కోరుకోవడం లేదని, ప్రభాస్ మాత్రం తన సక్సెస్ కోరుకుంటున్నాడని విష్ణు కాస్త ఎమోషనల్ గా మాట్లాడారు. ఇంకా ఏం మాట్లాడారంటే..

మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ పాన్ ఇండియా మూవీ 'కన్నప్ప'. తన హోమ్ ప్రొడక్షన్ లో భారీ బడ్జెట్ తో ఈ హిస్టారికల్ ఫాంటసీ డ్రామాని తెరకెక్కించారు. ఇందులో రెబల్ స్టార్ ప్రభాస్ తో పాటుగా.. మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి పాపులర్ స్టార్స్ నటిస్తున్నారు. ప్రమోషనల్ కంటెంట్ తోనే ఆడియన్స్ దృష్టిని ఆకర్షించిన ఈ చిత్రం.. జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ కోసం ఇటీవలే యూఎస్ వెళ్లిన విష్ణు.. అక్కడ ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో ప్రభాస్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసారు.

'కన్నప్ప' సినిమాలో రుద్ర అనే పాత్రలో ప్రభాస్ కనిపించనున్నారు. ఆల్రెడీ రిలీజైన ఫస్ట్ లుక్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఆయనది స్పెషల్ రోల్ అయినప్పటికీ, సినిమాపై హ్యూజ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. నార్త్ లో భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. ఇక మంచు విష్ణు ఎక్కడికి వెళ్లినా ప్రభాస్ గురించి మాట్లాడుతున్నారు. డార్లింగ్ తో తనకున్న అనుబంధాన్ని చాటుకుంటున్నారు. సినిమాలో నటించినందుకుగాను ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదని తెలిపారు. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానని లేటెస్ట్ ఇంటర్వ్యూలో విష్ణు అన్నారు.

"ప్రభాస్ ని నేను ఏకవచనంతో తిడుతుంటాను. మేము చాలా క్లోజ్. అతను ఎంత పెద్ద స్టార్ అనేది అతడికి తెలియదు. అతని లోకంలో అతను ఉంటాడు.. ఎవరి గురించి పట్టించుకోడు. అతని లైఫ్ అతనిది. షూటింగ్ కి వచ్చాడా వెళ్లిపోయాడా.. అంతే. ప్రభాస్‌లా చాలా తక్కువమంది ఉంటారు. కెరీర్ బిగినింగ్ లో అందరూ అలానే ఉంటారు. కానీ ఆసియాలోనే బిగ్గెస్ట్ స్టార్స్ లో ఒకరిగా ఉంటూ కూడా అంత హంబుల్ గా ఉండటం అతని గొప్పతనం. 'నువ్వు ఏ రోజుకీ మారకూడదు ప్రభాస్.. నువ్వు ఇలాగే ఉండాలి' అని అంటే.. 'ఏముంది, మనం ఎప్పుడూ ఇంతే కదా' అన్నాడు. అతను ఎల్లప్పుడూ అలానే ఉంటాడు"

"15 ఏళ్ల క్రితం ఓసారి నేనూ ప్రభాస్ మాట్లాడుకుంటున్నప్పుడు, 'నువ్వు ఎందుకు ఎక్కువ కలవవు' అని అడిగాడు. నన్ను ఎక్కువ కలిస్తే నేను నీకు నచ్చను బ్రదర్ అన్నాను. 'మూడు నెలలకో ఆరు నెలలకో ఒకసారి కలుసుకుంటే, మనం ఎప్పటికీ గ్రేట్ ఫ్రెండ్స్ గా ఉంటాం. ఎందుకంటే మనిద్దరం వేర్వేరు బడుల నుంచి వచ్చాం. నేను లేచే టైం.. నీ పడుకునే టైం. రెండూ డిఫరెంట్. అయినా సరే మనం ఎప్పటికీ మంచి సోదరులమే' అని చెప్పాను. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనాన్ని కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరి నా సక్సెస్ కోరుతున్నాడు. ఎన్ని జన్మలకైనా అతనికి నేను రుణపడి ఉంటాను. నిజంగా ప్రభాస్ కి నేను కృతజ్ఞుడిగా ఉంటాను" అని మంచు విష్ణు అన్నారు.

# అల్లు అర్జున్‌తో లవ్ స్టోరీ..



మెగా బ్రదర్ నాగబాబు కుమార్తె నిహారిక కొణిదెల మల్టీ టాలెంటెడ్ అనిపించుకుంది. హీరోయిన్ గా, హోస్టుగా చేసిన మెగా డాటర్.. నిర్మాతగానూ రాణిస్తోంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ అనే బ్యానర్ స్థాపించి ఓవైపు వెబ్ సిరీసులు, మరోవైపు సినిమాలు నిర్మిస్తోంది. అందరూ కొత్తవాళ్లతో 'కమిటీ కుర్రోళ్లు' అనే మూవీ తీసి బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టింది. ప్రస్తుతం చిన్న, మీడియం రేంజ్ ప్రాజెక్ట్స్ డీల్ చేస్తున్న నిహారిక.. భవిష్యత్ లో స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ సినిమాలు రూపొందించాలని ఆశ పడుతోంది. 'కమిటీ కుర్రోళ్లు' సినిమాకి గాను నిహారిక ఇటీవల ఓ అవార్డుల కార్యక్రమంలో 'వర్సటైల్ ప్రొడ్యూసర్ ఆఫ్ ఇది ఇయర్' పురస్కారాన్ని అందుకుంది. ఒకవేళ అవకాశం వస్తే నిర్మాతగా టాలీవుడ్ హీరోల్లో ఎవరెవరితో ఎలాంటి జానర్ సినిమాలు చేస్తారు? అని యాంకర్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. దీనికి నిహారిక స్పందిస్తూ.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నుంచి చాలా యాక్షన్ చూసేశాం కాబట్టి, ఒక మంచి లవ్ స్టోరీ చేస్తానని తెలిపింది.

సూపర్ స్టార్ మహేష్ బాబుతో మైథలాజిక్ మూవీ చేస్తానని నిహారిక చెప్పింది. రెబల్ స్టార్ ప్రభాస్ తో ఒక కామెడీ సినిమా చేయాలనుందని తెలిపింది. 'బుజ్జిగాడు' సినిమాలో ఆయన కామెడీ చాలా బాగా నచ్చిందని, అందుకే అలాంటి జోనర్ లో చేస్తే బాగుంటుందని మెగా తనయ పేర్కొంది. ఒకవేళ డైరెక్షన్ చేస్తే మాత్రం తొలి సినిమా తన అన్న మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో చేస్తానని చెప్పుకొచ్చింది. మహేష్ బాబు, ప్రభాస్, అల్లు అర్జున్ లతో సినిమాలు తీయాలనే మెగా డాటర్ కోరిక నెరవేరాలని అభిమానులు కోరుకుంటున్నారు. కాకపోతే ప్రస్తుతం వందల కోట్ల బడ్జెట్ తో భారీ సినిమాలు చేస్తున్న అగ్ర హీరోలతో ప్రాజెక్ట్ సెట్ చేయడానికి చాలా టైం పట్టొచ్చని భావిస్తున్నారు. ప్రభాస్, మహేష్ లతో నిహారిక చెప్పిన జోనర్స్ వర్కౌట్ అవుతాయేమో కానీ.. బన్నీతో ప్రేమ కథ అంటే కష్టమే అని అంటున్నారు. 'పుష్ప 2' తర్వాత అల్లు అర్జున్ క్రేజ్ నెక్స్ట్ లెవల్ కు చేరింది. ఇప్పుడు ఇంటర్నేషనల్ స్థాయికి చేరుకోడానికి ప్లాన్ చేసుకుంటున్నారు. కాబట్టి ఒకవేళ నిజంగానే నిహారికకు అల్లు అర్జున్ తో సినిమా చేసే ఛాన్స్ లభించినా, లవ్ సినిమాలు చేసే అవకాశం లేదు.

# అప్పుడు మహేష్, ఇప్పుడు టామ్ క్రూజ్



సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండేవారికి నిహారిక ఎన్ఎమ్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. ఆమె ఒక ఇన్ఫ్లూయెన్సర్, యూట్యూబర్, డిజిటల్ క్రియేటర్. తన వీడియోలతో విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు కారణంగా ఈ బ్యూటీ తెలుగు ఆడియన్స్ దృష్టిలో పడింది. 'మేజర్' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా సినిమా టికెట్ల కోసం మహేష్, నిహారిక క్యూలో నిలబడినట్లు క్రియేట్ చేసిన ఓ వీడియో అప్పట్లో తెగ వైరల్ అయింది. దాంతో టాలీవుడ్ లోనూ అమ్మడికి పాపులారిటీ వచ్చింది. ఇటీవలే హీరోయిన్ గా తెరంగేట్రం చేసిన నిహారిక.. ఇప్పుడు ఏకంగా హాలీవుడ్ స్టార్ టామ్ క్రూజ్‌ను మీట్ అయింది.

టామ్ క్రూజ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'మిషన్ ఇంపాజిబుల్: ది ఫైనల్ రెకనింగ్'. ఇది 2023లో వచ్చిన 'మిషన్ ఇంపాజిబుల్: డెడ్ రెకనింగ్' సినిమాకి సెకండ్ పార్ట్. %వీ×% ఫ్రాంచైజీలో 8వ సినిమాగా రూపొందింది. గ్లోబల్ వైడ్ గా సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ చిత్రం.. ఈరోజు (మే 17) ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. తాజాగా లండన్ లో సినిమా ప్రీమియర్ జరిగింది. ప్రమోషన్స్‌లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్స్ ను ఈ ప్రీమియర్ షోకు టీమ్ ఆహ్వానించింది. దీనికి నిహారిక ఎన్ఎమ్ కి కూడా ఇన్విటేషన్ అందింది. ఈ క్రమంలోనే యూకే వెళ్లి టామ్ క్రూజ్ ను కలిసింది.. ఫొటోలకు పోజులిచ్చింది.

టామ్ క్రూజ్‌ను కలిసిన విషయాన్ని నిహారిక సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ మిషన్ పాజిబుల్ అయినందుకు చాలా ఉత్సాహంగా ఉందని తెలిపింది. టామ్ ను మీట్ అవడం ఆశ్చర్యంగా ఉందని, తన కలను నిజం చేసినందుకు మిషన్ ఇంపాజిబుల్ టీంకి ధన్యవాదాలు అని నిహారిక రాసుకొచ్చింది. 'ఓం శాంతి ఓం' సినిమా మ్యూజిక్ ని జోడించి, ఓ స్పెషల్ వీడియోను ఆమె ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. టామ్ తన చేయి పట్టుకొని నడిపిస్తుంటే అమ్మడు మురిసిపోయింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అప్పుడు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో, ఇప్పుడు హాలీవుడ్ సూపర్ స్టార్ టామ్ క్రూజ్‌తో అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. 'పెరుసు' అనే తమిళ సినిమాతో నిహారిక ఎన్ఎమ్ హీరోయిన్ గా పరిచయమైంది. వైభవ్ తో కలిసి నటించిన ఈ చిత్రానికి ఓటీటీలో అనూహ్య స్పందన లభించింది. దీంతో నిహారికకు మరిన్ని ఆఫర్స్ వస్తున్నాయి. ఇప్పటికే అధర్వ మురళి హీరోగా తెరకెక్కుతున్న 'ఇదయం మురళి' చిత్రంలో నటించే అవకాశం అందుకున్నట్లు తెలుస్తోంది.

# 'అఖండ 3' కూడా ఉంటుందట



బాలయ్య ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇచ్చే అప్‌డేట్‌గా మారింది. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీ మొత్తంలో సీక్వెల్స్ ట్రెండ్ నడుస్తున్న నేపథ్యంలో 'హిట్' సిరీస్ తరహాలో 'అఖండ' సిరీస్ రూపొందించాలన్న బోయపాటి ప్లాన్‌పై ఆసక్తికర చర్చ సాగుతోంది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో వస్తోన్న తాజా చిత్రం 'అఖండ 2'. గతంలో వచ్చిన 'అఖండ' మూవీకి ఇది సీక్వెల్‌గా వస్తోంది. వీరిద్దరి కాంబినేషన్లో ఇప్పటివరకు వచ్చిన సింహ, లెజెండ్, అఖండ చిత్రాలు ఒకదానికి మించి మరొకటి సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 'అఖండ 2'ని అంతకుమించి తీర్చిదిద్దేలా బోయపాటి శ్రీను తెగ కష్టపడుతున్నాడు. 'అఖండ 2'ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రొడ్యూస్ చేస్తున్నారు. బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇందులో ఆధ్యాత్మిక అంశాలతో పాటు హై యాక్షన్ సీన్స్ ఉండేలా బోయపాటి గట్టిగానే ప్లాన్ వేస్తున్నాడు. అఖండ మూవీకి మించి మరో రేంజులో తమన్ మ్యూజిక్ రెడీ చేస్తున్నాడట. తాజాగా 'అఖండ 2'కి సంబంధించి ఓ అప్‌డేట్ హల్‌చల్ చేస్తోంది. ఈ సినిమాకి మూడో భాగం కూడా ఉందంట. 'అఖండ 2'లో ఎవరూ ఊహించని ట్విస్ట్ ఉంటుందట. అక్కడ ఎంట్రీ ఇచ్చే ఓ పాత్రతో ఫ్లాష్‌బ్యాక్‌తో 'అఖండ 3' తీసేందుకు బోయపాటి అప్పుడే కథ రెడీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇది నిజమో కాదో తెలియదు కానీ.. ఈ వార్త మాత్రం బాలయ్య ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇస్తోంది. ప్రస్తుతం అన్ని సినీ ఇండస్ట్రీల్లోనూ సీక్వెల్స్ ట్రెండ్ నడుస్తున్న వేళ.. 'అఖండ'ని కూడా ఓ సిరీస్ మాదిరిగా క్రియేట్ చేయాలని బోయపాటి ప్లాన్ అట. తెలుగులో 'హిట్' సిరీస్ మాదిరిగానే 'అఖండ' సిరీస్‌లో మరిన్ని చిత్రాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు 'హిట్ 4'లో హీరో కార్తి నటించనుండగా.. 'హిట్ 5'లో బాలయ్య సూపర్ రోల్‌లో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు రజినీకాంత్ హీరోగా నటిస్తోన్న 'జైలర్ 2'లో బాలకృష్ణ ఏపీ పోలీస్‌గా కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. అలాగే తమిళంలో 'గుడ్ బ్యాడ్ అగ్లీ'తో హిట్టు అందుకున్న డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్‌తోనూ బాలయ్య ఓ సినిమా చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# ఒక్క హిట్టుతో మారిన తలరాత..



2022లో అల్లూరి చిత్రంతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చిన కయాదు లోహర్‌కి తక్కువగానే అవకాశాలు వచ్చాయి. కానీ 2025లో తమిళంలో విడుదలైన డ్రాగన్ సినిమా ఆమె కెరీర్‌ను మలుపుతిప్పింది. గ్లామర్‌కి తోడు నటనకు స్కోప్ ఉన్న పాత్రలో మెప్పించిన కయాదు, ఇప్పుడు వరుస అవకాశాలతో బిజీగా ఉంది. నానితో ది ప్యారడైజ్, ధనుష్, శింబు చిత్రాల్లో కూడా అవకాశం దక్కనుందని టాక్. డ్రాగన్కు ముందు రూ.30 లక్షలు తీసుకున్న కయాదు, హిట్ తర్వాత రూ.2 కోట్లకు రెమ్యునరేషన్ పెంచిందట. ధనుష్‌తో నటిస్తే ?3 కోట్లు అందుకునే అవకాశం ఉంది. చిన్న సినిమా అయినా సరైన సక్సెస్ ఇస్తే హీరోయిన్ రేంజ్ ఎలా మారుతుందో కయాదు ఉదాహరణగా నిలిచింది.

ఇండస్ట్రీలోకి ఎప్పుడొచ్చామన్నది కాదు ఎంత త్వరగా హిట్టు కొట్టామన్నదే ముఖ్యం. అయితే 'డ్రాగన్' బ్యూటీ కయాదు లోహర్ విషయంలో మాత్రం హిట్టు కాస్త ఆలస్యమైంది. 2021లో కన్నడ చిత్రం మొగిల్‌పేటతో సినిమాల్లో అరంగ్రేటం చేసిన కయాదు... 2022లో శ్రీవిష్ణు హీరోగా తెరకెక్కిన 'అల్లూరి' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే ఆ సినిమాతో మంచి మార్కులు కొట్టేసినా ఆమెకు అవకాశాలు మాత్రం రాలేదు. ఆ తర్వాత ఇతర భాషల్లో కొన్ని సినిమాలు చేసినా క్రేజ్ మాత్రం రాలేదు. ఈ ఏడాది తమిళంలో ప్రదీప్ రంగనాథ్ సరసన నటించిన 'డ్రాగన్' మూవీ ఆమె జాతకాన్నే మార్చేసింది. గ్లామర్‌తో పాటు నటనకు ఆస్కారమున్న పాత్ర కావడంతో సత్తా చూపించింది. ఈ మూవీ తమిళంలో పాటు తెలుగులోనూ ఆమెకు వరుస అవకాశాలు వస్తున్నాయి. నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' చిత్రంలో హీరోయిన్‌గా కయాదు లోహర్ ఎంపికైనట్లు ప్రచారం జరుగుతోంది.

'డ్రాగన్' మూవీకి సంబంధించి ఈ బ్యూటీకి కేవలం రూ.30లక్షలే ఇచ్చారట. అయితే ఈ సినిమా బంపర్ హిట్టు కొట్టడంతో ఆ తర్వాత మరో రూ.70లక్షలు ఇచ్చి మొత్తం రూ.కోటి ముట్టజెప్పారట. దీంతో తన నెక్స్ట్ సినిమాలకి ఏకంగా రూ.2కోట్లు డిమాండ్ చేస్తోందట ఈ అమ్మడు. ప్రస్తుతం తమిళంలో అధర్వకు జంటగా నటిస్తోన్న కయాదు లోహర్.. ధనుష్, శింబు సినిమాల్లోనూ ఛాన్సులు అందుకున్నట్లు తెలుస్తోంది. శింబు 49వ చిత్రంలో నటిస్తోన్న కయాదు.. 'పోర్ తొళిల్' ఫేమ్ విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో ధనుష్ హీరోగా నటించనున్న చిత్రంలోనూ ఆమెను తీసుకునేందుకు చర్చలు నడుస్తున్నాయట. ధనుష్‌తో జతకడితే ఆ అమ్మడి రెమ్యునరేషన్ రూ.3కోట్లు దాటే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఏది ఏమైనా ప్రేక్షకులు గుర్తుపెట్టుకోవాలంటే వంద సినిమాలు చేయనక్కర్లేదు.. ఒక్కటి సరైన మూవీ చేస్తే చాలని కయాదు లోహర్ మరోసారి నిరూపించింది. చిన్న సినిమాగా రిలీజైన 'డ్రాగన్' ఆమె జీవితాన్నే మార్చేసి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మార్చేసింది. లక్ అంటే ఇదేమరి.

# కోపం వచ్చి థియేటర్లో ఒకడ్ని కొట్టేశా..



సిరివెన్నెల సీతారామశాస్త్రితో కృష్ణవంశీ తనకున్న బంధం, అనుబంధం గురించి చెప్పుకొచ్చాడు. ఎప్పుడు? ఎక్కడ? ఎలా పరిచయం అయింది.. అసలు ఆయన రాసిన పాటల్లో మొదటగా విన్నది ఏంటి? ఆ అనుభవం ఏంటి? అనే విషయాల గురించి నా ఉఛ్వాసం కవనం అనే ప్రోగ్రాంలో కృష్ణవంశీ పంచుకు న్నారు. ప్రస్తుతం ఈ పాత ఇంటర్వ్యూలోని విషయాలు నెట్టింట్లో ట్రెండ్ అవుతున్నాయి. ఊర్లో ఖాళీగా తిరుగుతూ ఉన్నప్పుడు సినిమాల్లోకి రావాలని కృష్ణవంశీ అనుకున్నాడట. కానీ ఎలా రావాలన్నది? ఏం కావాలన్నది? క్లారిటీ ఉండేది కాదట.

ఆ టైంలోనే సిరివెన్నెల సినిమాను కృష్ణవంశీ చూశాడట. ఆ సినిమా సరిగ్గా ఎక్కడం లేదట. సడెన్‌గా ఆది భిక్షువుని ఏమీ అడిగేది అనే పాట విని షాక్ అయ్యాడట. అదేంటి? దేవుడ్ని తిడుతూ పాట రాశాడు అని అనుకున్నాడట. థియేటర్లో పక్కన కూర్చున్న వాడు ఆ పాట గురించి ఏదో కామెంట్ చేస్తే అతడ్ని కృష్ణవంశీ కొట్టేశాడట. అది తన ఊరు కాబట్టి.. తన కోసం కొంత మంది వచ్చి అవతలి వాడ్ని కొట్టి పంపించేశారు అని కృష్ణవంశీ చెప్పుకొచ్చాడు.

అప్పటి వరకు పాటలు అంటే వేటూరి అనుకున్నాడట. ఆ పాటని కూడా ఆయనే రాసి ఉంటాడని అనుకుంటే.. కొత్తగా సిరివెన్నెల పేరు కనిపించిందట. వెంటనే పాటల పుస్తకం కొనుక్కుని ఆ లైన్స్ అన్నీ నోట్ చేసుకున్నాడట. ఆ పాటలోని భావం ఎంతో నచ్చిందని, అప్పటికి నిందాస్తుతి అనేది ఉంటుందని కూడా తనకు తెలీదని కృష్ణవంశీ చెప్పుకొచ్చాడు. ఆ తరువాత ఇండస్ట్రీలోకి వచ్చి లైట్ బాయ్, కెమెరా అసిస్టెంట్, ఎడిటింగ్ ఇలా అన్ని డిపార్ట్మెంట్లలో పని చేస్తూ ఉన్నానని తెలిపాడు. రాజేంద్ర ప్రసాద్, చంద్రమోహన్ సినిమాకి కూడా అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న టైంలో సిరివెన్నెల సీతారామశాస్త్రిని మొదటి సారి చూశాడట. ఆ మూవీ కోసం ఓ పాట రాసేందుకు అక్కడకు సిరివెన్నెల వచ్చారట. సిరివెన్నల పాట రాస్తుంటే.. అలా పక్కనే నిల్చుని కృష్ణవంశీ ఉన్నాడట. పోయి నీళ్లు, కాఫీ పట్టుకుని రా అని కృష్ణవంశీని సిరివెన్నెల అన్నారట. అప్పుడు తనని ఆఫీస్ బాయ్ అని అనుకున్నాడేమో అంటూ కృష్ణవంశీ చెప్పుకొచ్చాడు.